Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 20 ] AMARAVATI, MONDAY, 19th SEPTEMBER, 2022.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 19th September, 2022.

### L. A. Bill No. 20 of 2022

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH SURVEY AND BOUNDARIES ACT, 1923.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Third Year of the Republic of India as follows, -

**1.** (1) This Act may be called the Andhra Pradesh Survey and Boundaries (Amendment) Act, 2022. Short title and commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 29th August, 2022.

**2.** In the Andhra Pradesh Survey and Boundaries Act, 1923, in section 12, in clause (a), for the words "thirty (30) days" where ever it occurs, the words "twenty one (21) days" shall be substituted. Amendment of section 12. Act VIII of 1923.

**3.** (1) The Andhra Pradesh Survey and Boundaries (Amendment) Ordinance, 2022, is hereby repealed. Repeal and savings, Ordinance No. 8 of 2022.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh has taken up Resurvey as one of the flagship programme' under "Suparipalana". Section 12 (clause (a)) of Andhra Pradesh Survey and Boundaries Act, 1923 (Act VIII of 1923), is as detailed below:

***"An appeal under section 11 shall be preferred within thirty days from the date of service of notice under section 9 or 10, provided that the time taken to obtain a copy of the decision and of the map shall not be included in the period of thirty days allowed for appeal."***

A detailed analysis on appeals received during the Resurvey under Section 11. of Andhra Pradesh Survey and Boundaries Act, 1923 for 774 Villages is submitted by RDDs of both the Zones. As per the analysis that the percentage of receipt of appeals is ranging from 1% to 5% maximum except in one or two cases it is either 0% or 12% or more. As per analysis report the period of disposal of appeals under Section 11 of the Andhra Pradesh Survey and Boundaries Act, 1923 by the concerned i.e., 15 days of minimum period and a maximum period 20 days, except 25 to 30 days in meagre number of cases.

The Government of Andhra Pradesh have decided to complete the entire Resurvey by the end of 2023. Thus, there is a dire need for rationalization of the timelines basing on the field experience assessed for nearly 774 Villages in the entire State. Keeping the percentage of appeals received i.e., 1% to 5% cases, and disposal time ranging from 15 to 20 days, the existing period (time lines) of 30 days under Section 12 (a) of the Andhra Pradesh Survey and Boundaries Act, 1923 shall be reduced to 21 days for speedy completion of Resurvey in the State.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Survey and Boundaries Act, 1923 (Act VIII of 1923) suitably.

As the Legislature of the State is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Survey and Boundaries (Amendment) Ordinance, 2022 (Andhra Pradesh Ordinance No. 8 of 2022) was promulgated by His Excellency the Governor on the 26th August, 2022 which has been published in the Andhra Pradesh Gazette on 29th August, 2022.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS,
GOVERNMENT OF ANDHRA PRADESH.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1 (2) of the Bill authorize the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such, the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS,
GOVERNMENT OF ANDHRA PRADESH.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Survey and Boundaries (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS,
GOVERNMENT OF ANDHRA PRADESH.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, సెప్టెంబరు నెల, 19వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022 లోని 20వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 29 ఆగష్టు, 2022వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

12వ పరిచ్ఛేదమునకు సవరణ.

1923లోని VIIIవ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923లోని 12వ పరిచ్ఛేదపు ఖండము(ఎ)లోని "ముప్పది (30) దినములు" అను పదములకు బదులుగా, అవి ఎక్కడ వచ్చిననూ, "ఇరువది ఒక్క (21) దినములు" అను పదములను ఉంచవలెను.

రద్దు మరియు మినహాయింపులు.

2022లోని 8వ అధ్యాదేశము.

3. (1) ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల (సవరణ) అధ్యాదేశము, 2022 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

"సుపరిపాలన" క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రీసర్వేను ఒకానొక అతి ముఖ్యమైన కార్యక్రమముగా చేపట్టినది. ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923 (1923లోని VIIIవ చట్టము)లోని 12వ పరిచ్ఛేదపు ఖండము (ఎ)లో ఈ క్రింది విధంగా ఉన్నది.

"9వ లేదా 10వ పరిచ్ఛేదముల క్రింద నోటీసు అందిన తేదీ నుండి ముప్పది దినముల లోపల 11వ పరిచ్ఛేదము క్రింద అపీలుకు ప్రాధాన్యత ఇవ్వబడును, అయితే నిర్ణయ ప్రతి మరియు పటమును పొందదానికి తీసుకున్న సమయమును అపీలుకు అనుమతించిన ముప్పది దినముల కాలావధిలో చేర్చరాదు."

ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923లోని 11వ పరిచ్ఛేదము క్రింద 774 గ్రామాలకు రీసర్వే జరుగుతున్న సమయములో స్వీకరించిన అపీళ్ళపై ఒక సవివరమైన విశ్లేషణను రెండు జోన్ల ఆర్‌డిడిలు సమర్పించినారు. విశ్లేషణ ప్రకారం, అందిన అపీళ్ళ శాతం విస్తృతి 1 శాతం నుండి గరిష్ఠంగా 5 శాతం వరకు ఉన్నది, ఒకటి లేదా రెండు కేసులలో మినహాయించి ఇది సున్నా శాతం లేదా 12 శాతం లేదా అంతకంటే ఎక్కువగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923లోని 11వ పరిచ్ఛేదము క్రింద, సంబంధించిన వారిచే అపీళ్ళ పరిష్కార కాలావధి విశ్లేషణ నివేదిక ప్రకారం అతి తక్కువ సంఖ్య కేసులలో 25 నుండి 30 రోజులు మినహా, కనిష్ఠంగా 15 రోజుల కాలావధి మరియు గరిష్ఠంగా 20 రోజుల కాలావధిగా ఉన్నది.

2023 చివరినాటికి రీసర్వే మొత్తాన్ని పూర్తిచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించినది. ఆ ప్రకారంగా, రాష్ట్రం మొత్తంలో దాదాపు 774 గ్రామాల కోసం మదింపుచేసిన క్షేత్రస్థాయి అనుభవం ఆధారంగా కాలగతిని హేతుబద్ధీకరించవలసిన అత్యంత అవసరమున్నది. అందిన అపీళ్ళ శాతము అనగా 1 శాతం నుండి 5 శాతం కేసులు మరియు పరిష్కార సమయము విస్తృతి 15 నుండి 20 రోజులను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923 లోని 12(ఎ) పరిచ్ఛేదము క్రింద ప్రస్తుతమున్న కాలావధి (కాలగతి) 30 రోజులను, రాష్ట్రంలో రీసర్వేను త్వరితగతిన పూర్తిచేయడం కోసం 21 రోజులకు తగ్గించవలసి ఉన్నది.

తదనుసారముగా, ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923 (1923లోని VIIIవ చట్టము)ను తగిన విధముగా సవరించవలెనని నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున 26, ఆగష్టు 2022వ తేదీన మాన్యశ్రీ గవర్నరు జారీచేసిన ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల (సవరణ) అధ్యాదేశము, 2022 (2022లోని 8వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను ఆంధ్రప్రదేశ్ గెజెటునందు 29, ఆగష్టు 2022వ తేదీన ప్రచురించబడినది.

పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.